
కోటలో పాగా
అడపా చిరంజీవి

# కోటలో పాగా


రచన

**అడపా చిరంజీవి**

9989043117

రచయిత చిరునామా:

**అడపా చిరంజీవి**

302, శ్రీసాయి నివాస్, ప్లాట్ నెం. 4,

ఎల్.ఐ.సి. కాలనీ, శ్రీనగర్ కాలనీ పోస్ట్,

హైద్రాబాద్-73.



e-book (kinige.com): July, 2014



© సర్వహక్కులు రచయితవి



కవర్ డిజైన్: **యం. స్వామినాథ్**, 9246565264

బుక్ వర్క్: **ముమ్మడి హరి ప్రసాద్**

వెల: 60/-





**శ్రీకృష్ణదేవరాయ పబ్లికేషన్స్,**

302, శ్రీసాయి నివాస్, ప్లాట్ నెం. 4,

ఎల్.ఐ.సి. కాలనీ, శ్రీనగర్ కాలనీ పోస్ట్,

హైద్రాబాద్-73.

# అడపా చిరంజీవి రచనలు

1. **గాలిబంగ్లా**

   (జ్యోతిచిత్ర వారపత్రిక సినిమా నవలల పోటీలో ఉత్తమ ద్వితీయ బహుమతి రూ. 2,500/- గెలుపొందిన రచన)

2. **ట్రంప్ కార్డ్**

3. **మృత్యుసింహాసనం**

   (ఆంధ్రభూమి వారపత్రిక నవలల పోటీలో కన్సొలేషన్ బహుమతి రూ. 2,500/- గెలుపొందిన అడ్వెంచరస్ థ్రిల్లర్ నవల)

4. **హవేలి**

   (ప్రియదత్త వారపత్రిక సీరియల్)

5. **మృతసంజీవిని**

   (ఉదయం దినపత్రిక సీరియల్)

6. **యమడేంజర్**

   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)

7. **ఆఖరి క్షణం**

   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)

8. **మరణ ముహూర్తం**

   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)

9. **ప్రేమపోరాటం**

   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)

10. నిశాచరుడు
11. రాబందుల రాజ్యం
12. సహస్రాక్షుడు
13. మరణ సరిహద్దు
14. దోషి
15. క్షణమొక యుగం
16. చీకటి కళ్ళు
17. యమధర్మం
18. కింజోరి
19. యమపాశం
20. ది జంగిల్
21. ప్రవరాఖ్యుడు
22. మేరానామ్ జోకర్
    (హాస్యకథా మణిహారం)
23. వనరాణితో రేరాజు
    (శృంగార కథామంజరి)
24. ఈకథకు ముగింపు లేదు
    (కరుణ రస కథామాలిక)
25. దెయ్యాలతో దెబ్బలాట
    (భయానక రస కథాజగత్తు)
26. కపాలదుర్గం
    (చిన్నారిలోకం మాసపత్రిక సీరియల్)
27. వజ్రాల దీవి

# కోటలో పాగా

"ప్రజలను అష్టకష్టాలు పెడుతున్న ప్రభుత్వాన్ని నేనెన్నడూ చూడలేదు. మా తాతలు చెప్పగా వినలేదు. ఇక్కడే చూస్తున్నాను నాయనా!" ఆవేదనగా అన్నాడు బ్రహ్మంతాత.

విజయపురి రాజ్యానికి సమీపంగా వున్న సారంగపురం అనే ఊరు అది. వీధి కూడలిలో వున్న రావిచెట్టు నీడలో రాతిదిమ్మలపై కూర్చుని ఉన్నారు కొందరు గ్రామస్థులు. ఆ వూరిలో తల నెరిసినవారిలో ఆయనొకడు.

అప్పుడే అక్కడికొచ్చిన విక్రమకేతుడు, "ఏమిటి తాతా! ఇక్కడే చూస్తున్నా నంటున్నారు?" అని ప్రశ్నించాడు.

"చెప్పుకోవడానికి ఇంకేం వుంది నాయనా? ...పాలించవలసిన ప్రభువులే ప్రజలను కష్టాలపాలు చేస్తే మన బాధలు ఇంకెవరికి చెప్పుకుంటాం?" చెప్పాడు బ్రహ్మంతాత.

"మహారాజు సుచంద్రులు ధర్మప్రభువులు అని చెప్పుకుంటారే?"

వారి సంభాషణను ఆసక్తిగా వింటున్నారు అక్కడ చేరిన గ్రామస్థులు కొందరు.

“సుచంద్రసేనుడు ధర్మవర్తనుడే, కాని వృద్ధుడు కావడంవల్ల పరిపాలనా బాధ్యతలను తన మేనల్లుడు కీర్తికాముడికి అప్పగించాడు. వాడంటే మహారాజుకి మహాగురి.

సైన్యాధిపతి పదవిలోవున్న అతనికి ప్రధాన బాధ్యతలు అప్పగించి, మహామంత్రి బుద్ధిమతిని పర్యవేక్షణాధికారిగా నియమించాడు. పేరుకి సింహాసనం మీద కూర్చోడన్న మాటేగాని అధికారం చలాయించేది కీర్తికాముడే. అందుకే మనకీ కష్టాలు. అతను క్రూరుడు. నిరంకుశుడు...”

“మహామంత్రి ఎలాంటివాడు తాతా?”

“ఆయన చాలా సౌమ్యుడు. సాధు స్వభావి. కానీ ఆయన మాట చెల్లదు!”

“ఒకవైపు ప్రజలపై పన్నుల భారం పెంచుతున్నారు. పంటగింజలు చేతికి రాక, తిండికి కటకటలాడుతున్న పౌరులను పట్టించుకునే నాథుడు లేడు. పైగా పన్నులు కట్టమని బలవంతం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మహారాజుని కలిసి మన బాధలు చెప్పుకుంటే మంచిది కదా!” కాస్త ఆవేశంగానే పలికాడు విక్రమకేతుడు.

“మహారాజుని కలవనివ్వరు. మన పరిస్థితులు ఆయన చెవిన పడవు. మనది వృథాప్రయాస నాయనా! ఇప్పటికే ఈ కరవులో బ్రతకలేని కొన్ని కుటుంబాలవారు పొరుగు రాజ్యాలకు తరలి వెళ్ళిపోయారు”

“ఇది చాలా అన్యాయం తాతా...ఇలాంటి అక్రమపాలన సాగుతూ వుంటే, చూస్తూ వూరుకోవలసిందేనా?” అని విక్రమకేతుడు మాట ముగించేలోగా,

అప్పుడే అక్కడికి వేగంగా గుర్రం మీద వచ్చిన ఓ మధ్యవయస్కుడు గుండెల దగ్గర అదుముకుంటూ గుర్రం దిగి వారిముందు కుప్పకూలిపోయాడు. అతన్ని వెంబడిస్తూ వచ్చిన నలుగురు అశ్వికులు కిందపడినవాణ్ణి చుట్టు

ముట్టారు. తల నుంచి పాదాలవరకు నల్లటి ముసుగులు ధరించిన ఆ అశ్వికుల చేతుల్లో కత్తులున్నాయి.

కిందపడిన వీరుడి గుండెల దగ్గర రక్తం మడుగు కట్టింది.

విక్రమకేతుడు ఆ అశ్వికుల ముందుకొచ్చి "ఎవరు మీరు?" అని ప్రశ్నించాడు.

"మేము ఎవరిమైతే నీకెందుకు? మాకు కావలసిన మనిషిని మేము తీసుకెళతాం" అంటూ గుర్రాల మీంచి కిందకి దిగారా అశ్వికులు.

"చావు బ్రతుకుల్లో వున్న అతన్ని మీకు అప్పగించము!" గంభీరంగా పలికిన విక్రమకేతుడివైపు చూసి, ఆ ముసుగు మనుషులు సైగలు చేసుకుంటూ అతణ్ణి చుట్టుముట్టారు.

మెరుపులా ఒరలోంచి కత్తి దూసి ఝుళిపించాడు విక్రమకేతుడు.

కనురెప్పపాటులో అక్కడ యుద్ధం మొదలైంది.

గ్రామస్థులు దూరంగా జరిగారు.

ఒంటరివాడైన విక్రమకేతుడు మెరుపువేగంతో చిచ్చరపిడుగులా విజృంభిస్తూ నాలుగు కత్తులకు సమాధానం చెబుతున్నాడు. అతడి ధాటికి వాళ్ళు నిలబడలేకపోతున్నారు. అవకాశం వున్నా ఆ ముసుగు మనుషలను గాయపరచకుండా, తన ఖడ్గచాలనంతో వారిని బాగా భయపెట్టాడు.

విగడియకాలం అక్కడిక నిలబడలేక ఆ ముసుగు మనుషులు గుర్రాలు ఎక్కి పారిపోయారు.

ఆలోగా గాయాలతో పడివున్న మనిషి దాహార్తిని తీర్చారు ఇద్దరు యువకులు. వాళ్లు విక్రమకేతుడి స్నేహితులు శరభుడు, చిత్రవ్రతుడు. అప్పటికే వైద్యుణ్ణి తీసుకురావడానికి గ్రామస్థులు కూడ వెళ్ళారు.

కింద పడి వున్న వీరుడు అక్కడున్న అందరివైపు చూసి చేతులు జోడించాడు. విక్రమకేతుణ్ణి చేసైగతో పిలిచాడు. అతడు దగ్గరకొచ్చి మోకాళ్ళ మీద కూర్చున్నాడు.

“నాయనా! నువ్వు మహావీరుడివని నీ ఖడ్గనైపుణ్యం వలన గ్రహించాను. నీ శ్రమ వృథా, నేనిక బ్రతకను. ఒక ముఖ్యమైన విషయం చెబుతాను వినండి... నా పేరు డిండిమభట్టు. చెరశాల అధికారిని. కోటలో రహస్యంగా ఏదో కుట్ర జరుగుతున్నది. కొందరు కుట్రదారులు రహస్య సమాలోచనలో వుండగా కొన్ని మాటలు నా చెవిన పడ్డాయి. మహారాజు సుచంద్రసేనుడు, యువరాణి కల్యాణ తిలక గురించి వాళ్ళ ప్రస్తావనలో విన్నాను. వాళ్ళ కుట్ర ఏమిటో నాకు తెలీదు. చీకట్లో వారి ముఖాలు గుర్తు పట్టలేకపోయాను. వాళ్ళ నాయకుణ్ణి మాత్రం స్పష్టంగా చూశాను. కానీ ఇప్పటికీ నాకు నమ్మశక్యం కాకుండా వుంది...” ఎగశ్వాస వచ్చేసరికి మాట్లాడలేక ఆగాడు.

కొన్ని విగడియలు ఆయన్ని వూపిరి పీల్చుకోనిచ్చి “ఇప్పుడు చెప్పండి... వాళ్ళ నాయకుడు ఎవరు?” అని ప్రశ్నించాడు విక్రమకేతుడు. చెప్పడానికన్నట్టు నోరు తెరచి అతడి చేతుల్లోనే తుదిశ్వాస విడిచాడు డిండిమభట్టు. ఆయనతో ఎలాంటి బంధుత్వం లేకపోయినా అక్కడున్నవారంతా జాలిగా చూశారు.

అదే గడియలో అక్కడికొచ్చిన విక్రమకేతుడి తండ్రి రుద్రభూపతి ఒక్కసారి ఆశ్చర్యంగా నోరు తెరచి “డిండిమభట్టా! ఈయన్ని ఇంత దారుణంగా హత మార్చింది ఎవరు?” అని ప్రశ్నించాడు.

“ఈయన నీకు తెలుసా నాయనా?” అని బ్రహ్మంతాత అడిగాడు.

“తెలుసు...నేను రాజుగారి కొలువులో అశ్వదళపతిగా పని చేస్తున్న కాలం నుంచీ తెలుసు డిండిమభట్టు అంటే నిజాయితీకి ప్రతిరూపం. గొప్ప రాజభక్తి గల మంచి మనిషి” చెప్పాడు రుద్రభూపతి.

అక్కడ జరిగిందంతా క్లుప్తంగా చెప్పాడు బ్రహ్మంతాత.

"అయితే అందరూ జాగ్రత్తగా వినండి. ఇక్కడ జరిగింది మర్చిపోండి. ఎవరికీ చెప్పొద్దు. వేగులు వచ్చినా మాట జారొద్దు. అందరూ ప్రమాదంలో పడతారు. ముసుగు మనుషులు ఇతన్ని పొడిచి పారిపోయారని, వెనువెంటనే ప్రాణం పోయిందని చెప్పండి. గ్రామాధికారికి కబురు పంపండి. పద్ధతి ప్రకారం శవాన్ని డిండిమభట్టు గ్రామానికి తరలిస్తారు" అని చెబుతూ వుండగానే కడసారిగా అతని మృతదేహాన్ని చూసి బాధపడ్డాడు రుద్రభూపతి.

* * *

రుద్రభూపతి చెప్పినట్టే రాజకోట నుంచి వేగులు వచ్చి ఆ గ్రామ ప్రజలను ప్రశ్నించారు. తమకేమీ తెలియదని ఎవరికి వారే తప్పుకున్నారు. రహస్యం పొక్కలేదని గ్రహించిన వేగులు వెనుదిరిగి వెళ్ళిపోయారు.

అదేరోజు రాత్రి రుద్రభూపతి ఇంట్లో సమావేశం జరిగింది. రుద్రభూపతి, బ్రహ్మంతాత, విక్రమకేతుడు, చిత్రవ్రతుడు, శరభుడు అక్కడ రహస్య సమాలోచన చేస్తున్నారు.

"డిండిమభట్టును వెంటాడి హతమార్చడానికి కారణం ఏమిటి?" ఆశ్చర్యంగా అడిగాడు చిత్రవ్రతుడు.

"కోటలో ఏదో కుట్ర జరుగుతున్నది. దానికి సంబంధించిన ఒక కీలక రహస్యాన్ని డిండిమభట్టు తెలుసుకున్నాడు. అందుకే అతన్ని హతమార్చారు" అని చెప్పాడు విక్రమకేతుడు.

"ఆ రహస్యం ఏమై వుంటుంది?" నాటకీయంగా అడిగాడు సన్నగా గెడకర్రలా వుండే శరభుడు.

"అది తెలిస్తే అంతా తేలిపోయినట్టే...మొత్తానికి కోటలో ఏదో కుట్ర

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kotalo+Paga**

* * *